క్లుప్తంగా

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోండి

వేములపల్లి : కొత్తగా పాస్ పుస్తకాలు పొంది ఉండి 18 నుంచి 59ఏళ్లగా ప్రతి రైతు ప్రభుత్వం అందించే రైతుబీమా పథకానికి అర్హులని ఏడీఏ నాగమణి అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపాలెం, రావులపెంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఓ రుషేంద్రమణి, ఏఈవోలు సంతోష్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

చందంపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నాగేష్

చందంపేట : చందంపేట మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కొండ్రపల్లి నాగేష్ నియమితులయ్యారు. ఈ మేరకు దేవరకొండలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతెం సహదేవుడు మాదిగ ఆధ్వర్యంలో గురువారం దేవరకొండ ఐబీలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు కొండ్రపల్లి నాగేష్‌కు నియామక పత్రం అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు నాగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

కొండమల్లేపల్లి : ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను కొండమల్లేపల్లి మండల స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రామ్మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు ఎస్‌డి.పాషా, అధ్యక్షులు గంధం సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బుడిగ శంకర్‌గౌడ్, చిరంజీవి, సతీష్, శ్రీనివాస్, వెంకట్, రాజు, పరమేష్, రాకేష్, కిరణ్; రమేష్, మహేష్, మురళి, కేశవరెడ్డి, లింగం, మల్లేష్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ స్థల పరిశీలన

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని మేడారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 276లోని భూమిని విద్యుత్ సబ్‌స్టేషన్ స్థలం కొరకు గురువారం ఆర్డీఓ శ్రీరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, డీటీ శివశంకర్, ఏఈ కావ్య, తదితరులున్నారు.

మాదిగల మహాధర్నాను విజయవంతం చేయాలి

దేవరకొండ : ఆగస్టు 9న ఢిల్లీలో నిర్వహించనున్న మాదిగ మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతెం సహదేవుడు పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని రహదారి బంగ్లా వద్ద మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మహాధర్నాకు దేవరకొండ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, మాతంగి కాశయ్య, ఆరెకంటి ఏసయ్య, ఎర్ర యాదగిరి, మాతంగి హరికృష్ణ తదితరులు ఉన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

హాలియా : కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిందని దేశంలో విద్యాభివృద్ధి కోసం కనీసం కేటాయించాల్సిన నిధులను కేటాయించలేదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, నాయకులు జానీ, వర్షిత్, నాగరాజు, సంతోష్, చరణ్, పవన్ ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఆర్టీసీ డీఎంకు సన్మానం



పాల్, రాంమోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాగూడ నుంచి ఆదిలాబాద్, నిజామాబాద్ కార్గో ఏటీఎంగా బదిలీ అయినా బొల్లెద్దును, నల్లగొండ నుంచి మిర్యాలగూడకు వచ్చిన నూతన డీఎం గంగుల రాంమోహన్‌రెడ్డిలను గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో బీఆర్‌టీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహమ్మద్ నాజర్ అలీ మిర్జా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఇరువురికి స్వీట్లు తినిపించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ ఉపాధ్యక్షులు చోటు, కార్యదర్శి అఖిల్, బస్టాండ్ అడ్డ ఆటో డ్రైవర్లు, ఓనర్లు గబ్బర్, యూసుఫ్, ఫర్వేజ్, సైదులు, మాజీద్, లక్ష్మీనారాయణ, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల కట్టడికి సమాయత్తం

మున్సిపాలిటీలో నేటి నుంచి ఇంటింటా జ్వర సర్వే

- ప్రతి వార్డుకు ఐదుగురు సభ్యుల బృందం
- జ్వరపీడితులను గుర్తించి, మందులు అందజేయనున్న టీం సభ్యులు
- ఆరోగ్య, మెప్మా, పారిశుద్ధ్య సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ సమావేశం



సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి

మిర్యాలగూడ టౌన్ : సీజనల్ వ్యాధుల కట్టడికి వైద్యశాఖ సమాయత్తమైంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి 'ఇంటింటి జ్వర సర్వే'ను ప్రారంభించనున్నారు. మున్సిపాలిటీలో మెప్మా విభాగం ఆర్పీలు, వైద్య ఆరోగ్య విభాగం నుంచి ఆశలు, ఏఎన్ఎంలు, పారిశుద్ధ్య విభాగం నుంచి మొత్తం ఐదుగురు సభ్యులతో కూడిన బృందం ప్రతి ఇంటికి వెళ్లి జ్వర పీడితులను గుర్తించి ఆస్పత్రిలో చేర్పించనున్నారు.

లక్షణాలపై ఆరా

జ్వరం, ఒళ్లునొప్పులు, జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఉన్నాయా..? లేదా అని ప్రజలను సిబ్బంది ప్రశిస్తారు. ఎన్ని రోజుల నుంచి జ్వరం వస్తుంది..? మందుల వేసుకున్నా జ్వరం వస్తుందా ..? అనే వివరాలు నమోదు చేయనున్నారు. ఏ సమయంలో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని వివరాలు సేకరించనున్నారు. ఈ సారి వాతావరణ మార్పులతో డెంగీ, విషజ్వరాలు ప్రబలుతున్నాయి. అలాగే ఆ సర్వేలో ప్రతి ఇంటికి వెళ్లి ఫ్రీజ్ వెనుక భాగంలో ఉండే నీటి తొట్టి, పాత కూలర్లు, మొక్కలు పెంచే తొట్లు, పాత కుండలు, నీటి సంపులు, ఇంటి పరిసరాల్లో ఉండే కొబ్బరి బొండాలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పాత టైర్లలో దోమల లార్వాలను నిర్మూలించేందుకు టిమోపాస్, ప్రధావణంతో పిచికారీ చేయనున్నారు.

మున్సిపాలిటీలో 48 బృందాలు

మున్సిపల్ కమిషనర్ మిర్యాలగూడ డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసా గీతావాణితో కలిసి గురువారం మున్సిపల్ మెప్మా సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి నేటి నుంచి ఇంటింటి సర్వేపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బృందాలకు దిశా నిర్దేశం చేశారు. మున్సిపాలిటీలోని 48 వార్డులు ఉండగా ఆయా వార్డుల్లో మొత్తం 28 వేల 104 గృహాలు ఉన్నాయి. ఈ గృహాలను ఇంటింటి సర్వే చేసేందుకు పట్టణంలో 48 బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి వార్డులో ఏదో ఒక ఏరియాను ఎంచుకొని ఆ ఏరియా నుంచి సర్వే చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ప్రతి వార్డులో ఉదయం నుంచి సాయంత్రం వరకు కనీసం 200 గృహాలు అయిన సర్వే చేసే విధంగా చర్యలు చేపడుతున్నారు. ప్రతి సర్వేలో ప్రభుత్వం నుంచి ఫార్మట్‌లో వివరాలను నమోదు చేసుకోనున్నారు. ఏ ఇంటిని కూడా వదలకుండా ప్రతి ఇంటిని తట్టే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. అనంతరం 39వ వార్డు అశోక్ నగర్‌లో ఓ మహిళకు డెంగ్యూ జ్వరం రావడంతో ఆమెను మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీరు శ్వేతారెడ్డి, స్థానిక కౌన్సిలర్ తలకోల సుజాతతో కలిసి బాధితురాలును పరామర్శించి ఆమె వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రకాశ్‌నగర్‌లో గల బస్తీ దవఖానలో రికార్డులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపీతో పాటు అక్కడకి వైద్యం కోసం వచ్చిన వారి నుంచి వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

సర్వే పక్కాగా ఉండాలి

నేటి నుంచి మున్సిపాలిటీలో చేపట్టనున్న సర్వే పకడ్బందిగా పక్కాగా ఉండాలి, ప్రతి ఇంటికి వెళ్లినప్పుడు అద్దె ఉంటున్న వారిని కూడా సర్వే తప్పని సరిగా చేయాలి. సర్వేకు వెళ్లిన సమయంలో లేకుంటే తిరిగి మరో సారి వెళ్లాలి. సర్వేలో ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందిగా ఉండాలి. మెప్మా సిబ్బంది, ఆర్పీలు, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.

– మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అలీ

కుక్కల దాడిలో నెమలి మృతి



మృతి చెందిన నెమలి

మిర్యాలగూడ అర్బన్ : కుక్కల దాడిలో జాతీయ పక్షి నెమలి మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపుర కాలనీలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలోని ఓ రోడ్డులో తీవ్ర గాయాలతో పడి ఉన్న నెమలిని గుర్తించిన స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు నెమలిని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతి చెందిన నెమలిని స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు సమీపంలోని అటవీ ప్రాంతంలో ఖననం చేసినట్లు తెలిపారు. కాగా నిత్యం రద్దీగా ఉండే జనావాసాల మధ్యకు నెమలి ఏ విధంగా వచ్చిందనే అనుమానాలు వ్యక్తమవుతుండగా, ఈ విషయంపై సమగ్ర విచారణ చేస్తే నెమలి మృతిపై అనుమానాలు విడుతాయని స్థానికులు పేర్కొంటున్నారు.

'క్రీడారంగ చరిత్రలో సువర్ణ అధ్యాయం'



గొట్టిపాటి కర్తయ్య, కబడ్డీ క్రీడాకారుడు

నాగార్జునసాగర్ : తెలంగాణ రాష్ట్ర క్రీడారంగ చరిత్రలో సువర్ణ అధ్యాయానికి సీఎం రేవంత్‌రెడ్డి నాంది పలికాడని జాతీయ సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ఒలింపిక్ అసోషియేషన్ జిల్లా కార్యదర్శి గొట్టిపాటి కర్తయ్య పేర్కొన్నారు. గురువారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు బాసటగా నిలిచేందుకు రూ.325కోట్లు కేటాయించరన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అడ్వయిజర్ జితేందర్‌రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె. జగదీశ్వర్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీలో శుక్రవారం నుంచి నిర్వహించనున్న ఇంటింటి జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ కేస రవి అన్నారు. గురువారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆయా వార్డుల్లో సర్వే నిర్వహించే బృందాలు జ్వరాల బారిన పడే వారి అన్ని వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అంతేగాకుండా ఇంటి పరిసరాల్లో నీటిని నిల్వకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో వివరించాలని వారు సూచించారు. ఈ సమావేశంలో అంజూమ్, కీర్తి శ్రీ, నరహరి, ఖలీం, లింగయ్య తదితరులు ఉన్నారు.

చింతపల్లి : మండలంలోని గ్రామాల్లో గురువారం ప్రభుత్వ ఆర్యోగ శాఖ, గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాల సీజన్లో సీజనల్ వ్యాధులు పొంచి ఉండడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో రోడ్లపై మురుగు పారకుండా, వర్షపు నీరు నిల్వ ఉండకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో జ్వర పీడితులు వివరాలుసేకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారదర్శకంగా చేపట్టాలి

హాలియా : హాలియా మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం చేపట్టనున్న ఇంటింటా జ్వర సర్వేను పారదర్శకంగా వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం హాలియా మున్సిపాలిటీ కార్యాయంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులతో ఇంటింటా జ్వర సర్వే కోసం నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ, సీహెచ్ఓ మోతీలాల్, సూపర్‌వైజర్ ప్రమీల, మెప్మా అధికారి వసంత్‌కుమార్, వైద్య సిబ్బంది, వార్డు ఆఫీసర్లు, ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మిర్యాలగూడ: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన ఎర్రబోయిన కోటయ్యయాదవ్(49) బుధవారం రాత్రి పని నిమిత్తం బైక్‌పై దామరచర్ల మండల కేంద్రానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుంటూరు నుంచి వస్తున్న డీసీఎం వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన కోటయ్యను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి కుమారుడు ఎర్రబోయిన హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్ఐ రవి తెలిపారు.

విద్యార్థుల సమస్యలను పట్టించుకునే వారేరి



హాలియా : హాస్టల్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీను

హాలియా : సంక్షేమ హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థినులు అనేక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్న పట్టించుకునేవారే కరువయ్యారని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అన్నారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఆఎస్) ఆధ్వర్యంలో గురువారం హాలియా పట్టణంలోని ఎస్సీ, బీసీ బాలికల హాస్టళ్లలో నిర్వహించిన సమగ్ర సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ అనుముల మండల అధ్యక్షుడు కొమ్ము జీవన్, విద్యార్థులు ఉన్నారు.

దుప్పట్లు పంపిణీ చేయకపోవడం దారుణం

పెద్దవూర : పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, నోట్ బుక్స్ పంపిణీ చేయకపోవడం దారుణమని కేవీపీఎస్ జిల్లా నాయకుడు దొంతాల నాగార్జున అన్నారు.గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలను రూ.2500లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోరెపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండుగ



తీజ్ పండుగలో పాల్గొన్న నడింతండా గిరిజనులు

త్రిపురారం : మండలంలోని సత్యంపాడ్ తండా పంచాయతీ పరిధిలోని నడింతండా, లక్పతి తండాల్లో గురువారం గిరిజనలు సంప్రదాయ పద్ధతిలో తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మొలకెత్తిన బుట్టలను నెత్తిన ఎత్తుకోని స్థానికంగా ఉన్న దేవాలయం వద్దకు తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ధనావత్ భారతీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పద్మలు పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్



అడవిదేవులపల్లి : అరెస్టయిన బీజేవైఎం నాయకులు



వేములపల్లి : మాడుగులపల్లి పోలీస్‌స్టేషన్‌లో..

అడవిదేవులపల్లి : జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడంతో పాటు నిరుద్యోగ భృతిని చెల్లించాలని డిమాండ్ చేస్తూ 'చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా బీజేవైఎం, బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ, బీజేవైఎం నాయకులు మాట్లాడారు. అరెస్ట్ అయినా వారిలో పానుగోతు కోటేష్, రమావత్ రవీందర్, రమావత్ రమేష్, మండల శంకర్, పాతులోతు హనుమ, కుర్ర రాగ్యా తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి (మాడుగులపల్లి) : నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీజేవైఎం నాయకులను మాడుగులపల్లి పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మకంటి నరసింహ, బీజేవైఎం మండల అధ్యక్షుడు నాగరాజు, నాయకులు జాన్‌రెడ్డి, యాదగిరి, శంకర్, కృష్ణారెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా వేములపల్లి మండల పోలీసులు బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, జవ్వాజి సత్యనారాయణ, వెంకన్న, శ్రీరామోజు రవి, మహేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి గురువారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు పలువురు బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్‌యాదవ్, బొడ్డు మహేస్, అభినవ్, శ్రీశైలం, మల్లేస్, రవి, రాజు, మహేందర్ తదితరులున్నారు.

బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి : బ్యాంకులు అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సీఎంజీబీ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీకాంతి జూనియర్, డిగ్రీ కళాశాలలో ఆర్‌బీఐ, సీఎఫ్ఎల్ సంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అప్రమత్తత అంశాలై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్‌తో కలిసి సీఎంజీబీ ఆంజనేయులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని సమస్యను తెలియజేయాలని, అనంతరం బ్యాంకులో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమారి, ఎస్‌బీఐ మేనేజర్ సందీప్, ప్రిన్సిపాల్ అశోక్, అంకులమ్మ, మహేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఎంజీబీ ఆంజనేయులు

రోడ్డు విస్తరణ పనులు త్వరలో పూర్తి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వేములపల్లి : అసంపూర్తిగా ఉన్న బీమారం–సూర్యాపేట రహదారి విస్తరణ పనులను త్వరలోనే పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సల్కునూరు క్రాస్‌రోడ్డు సమీపంలోని రహదారి వర్షాలకు దెబ్బతినడంతో ఆయన పరిశీలించి మరమ్మతులు చేపట్టారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో రోడ్డు విస్తరణ పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, బీరెల్లి సతీష్‌రెడ్డి, పిల్లల సందీప్, అంకెపాక సైదులు తదితరులు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

మిర్యాలగూడ : ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణాకు మొండిచేయి చూపారని డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు నిధులు కేటాయింపు చేయించడంలో విఫలమయ్యారన్నారు. ఏపీ, బీహార్ రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించడం తగదన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కేటాయింపులు జరగలేదని ఆరోపించారు. ప్రధాని మోదీకి అదాని, అంబానీల మీద ఉన్న ప్రేమ తెలంగాణపై లేదన్నారు. మూడుసార్లు అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణాకు తీరని అన్యాయం చేసిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశంలో దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, వినోద్, నాగునాయక్, అజయ్, సైదులు, రామయ్య, సత్యనారాయణ, నాగరాజు, పాపానాయక్, శ్రీను పాల్గొన్నారు.

ఏకాగ్రతతో బస్సు నడపాలి



మాట్లాడుతున్న ఎంవీఐ వీరస్వామి

మిర్యాలగూడ టౌన్ : డ్రైవర్లు ఏకాగ్రతతో బస్సు నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని మిర్యాలగూడ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ లాల్‌కోట వీరస్వామి అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ డీపోలో 'ప్రమాద రహిత వారోత్సవాలు' ప్రారంభించి మాట్లాడారు. మత్తు కలిగించే ఎలాంటివి వాడవద్దన్నారు. ఆర్టీసీ డీఎం గంగుల రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిస కాకుండా నీపై ఎంతో మంది ఆధారపడి ఉన్నందున బస్సు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ భారతీబాయి, ఎంఎఫ్ పుష్పాల యాదగిరిలతో పాటు డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చాలి

గుర్రంపోడు : ముదిరాజ్‌లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్ కోరారు. గురువారం ఈ మేరకు మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ముదిరాజ్‌లకు మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పాటు చేసిన వెయ్యి కోట్లు మంజూరు చేయాలన్నారు. ముదిరాజ్‌లకు 75శాతం సబ్సిడీ నిధులు అందించి వారికి వాహనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు వెలుగు యాదయ్య, నాయకులు సత్యనారాయణ, చక్రవర్తి, వెంకటయ్య, శ్రీశైలం, వెంకటాద్రి, నర్సింహ్మ, వాకిటి చంద్రయ్య, చక్రవర్తి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూతోనే సమస్యల పరిష్కారం



సభ్యత్వం అందజేస్తున్న పూల రవీందర్

మిర్యాలగూడ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యమని పీఆర్‌టీయూ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్‌రెడ్డి, సంఘం నాయకులు అశోక్‌కుమార్, సైదిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రాంరెడ్డి, భిక్షం, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డు గోడ తొలగించాలని కాలనీవాసుల ధర్నా



ధర్నా చేస్తున్న బీసీ కాలనీవాసులు

మిర్యాలగూడ : గ్రామంలో బీసీ కాలనీకి వెళ్లే దారికి అడ్డంగా కొందరు అడ్డు గోడ నిర్మించి రానీయకుండా అడ్డుకోవడంతో గురువారం కాలనీవాసులు ధర్నా చేపట్టారు. మిర్యాలగూడ మండలం జేత్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి వెళ్లే దారిని అడ్డుగోడ కట్టి రాకపోకలను అడ్డుకుంటున్నారని కాలనీవాసులు వాపోయారు. ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. రోడ్డుకు అడ్డంగా కట్టిన గోడను తొలగించమంటే తమపై దాడులకు దిగుతున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇప్పటికైన తక్షణమే రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడను తొలగించి రాకపోకలు కొనసాగించేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్‌లో ఎలాంటి వర్గ పోరు లేదు

కొండమల్లేపల్లి : మండల కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ పోరు లేదని కొండమల్లేపల్లి మాజి ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన రైతు రుణమాఫీలో ఎంపీపీ హాజరుకాకపోవడంపై జరిగిన ప్రచారాన్ని ఆమె ఖండించారు.

చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

దేవరకొండ : కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సుప్రభాతాన్ని ఊటంకిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కదిరె కృష్ణపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేశ్ పోలీసులను కోరారు. గురువారం ఈ మేరకు దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అంజి, అంజయ్య, సుధాకర్,రెడ్డి శంకర్, ఛండీశ్వర్, శేఖర్‌రెడ్డి, రమేష్, శివ ఉన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

మిర్యాలగూడ టౌన్ : స్థానిక బకల్‌వాడీ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నూతన విద్యావిధానంలో భాగంగా 'శిక్షా సప్తాహ్'లో భాగంగా చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లమేకల వెంకయ్య, చంద్రయ్య, బాను, శైలజ. పీడీ సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, ఉదయ, శ్రీనుచ, కస్తూరి ప్రభాకర్ తదితరులున్నారు.

కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

కొండమల్లేపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ అని, దీంట్లో తెలంగాణను పూర్తిగా విస్మరించారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్.లక్ష్మీనారాయణ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని సాయికృప ఫంక్ష హాల్‌లో నిర్వహించిన సీపీఎం దేవరకొండ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండలాల కార్యదర్శులు పెరికె విజయ్‌కుమార్, ఉడుగుండ్ల రాములు, ఎం.శ్రీను, నాయకులు కావలి కృష్ణయ్య, పోలె యాదయ్య, కంబాలపల్లి చిరంజీవి, ఉడుగుండ్ల లక్ష్మమ్మ, సువాసిని, దోసపాటి విజయ పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించాలని బీసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సింహాద్రి గీతావాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు నాయకులు చేగొండి మురళియాదవ్ జయరాజు, వెంకటేశం, బీరప్ప, కుమార్, భిక్షాలు తదితరులు ఉన్నారు.